# పదమాపద భాగ్యశాలుల యొక్క గుర్తులు.....17-4-84

పదమాపద భాగ్యశాలులుగా తయారుచేసే బాప్‌దాదా తన యొక్క నిరంతర సేవాధారి పిల్లలతో మాట్లాడుతున్నారు :-

భాగ్యవిధాత బాబా భాగ్యవాన్ పిల్లలందరినీ చూస్తున్నారు. ప్రతి ఒక్క బ్రాహ్మణాత్మ భాగ్యవాన్ ఆత్మ. బ్రాహ్మణులుగా అవ్వటం అంటే భాగ్యవంతులుగా అవ్వటం. భగవంతుని వారిగా అవ్వటం అంటే భాగ్యవంతులుగా అవ్వటం. అందరూ భాగ్యవంతులే కానీ బాబా వారిగా అయిన తర్వాత బాబా ద్వారా ఏవైతే రకరకాల ఖజానాల యొక్క వారసత్వాన్ని పొందుతారో ఆ శ్రేష్ఠ వారసత్వం యొక్క అధికారాన్ని పొంది అధికారి జీవితంలో నడవటం లేదా లభించిన అధికారాన్ని సహజవిధి ద్వారా వృద్ధి చేసుకోవటంలో నెంబర్‌వారీగా అయిపోతున్నారు. కొంతమంది భాగ్యవంతులుగా ఉండిపోతున్నారు, కొంతమంది సౌభాగ్యవంతులుగా అయిపోతున్నారు. కొంతమంది వేలు, కొంతమంది లక్షలు, కొంతమంది పదమాపద భాగ్యవంతులుగా అయిపోతున్నారు.ఎందుకంటే ఖజానాను విధితో కార్యంలో ఉపయోగించటం అంటే వృద్ధిని పొందటం. స్వయాన్ని సంపన్నంగా చేసుకునే కార్యంలో ఉపయోగించినా, స్వయం యొక్క సంపన్నత ద్వారా ఇతరాత్మల సేవాకార్యంలో ఉపయోగించినా పెరుగుతుంది. వినాశిధనం ఖర్చు చేయటం ద్వారా తరిగిపోతుంది. అవినాశి ధనాన్ని ఖర్చు చేయటం ద్వారా కోటానుకోట్లు పెరుగుతుంది.అందువలనే ఖర్చు పెట్టండి మరియు తినండి అని అంటారు. ఎంతగా ఖర్చు పెడుతూ, తింటూ ఉంటారో అంతగా చక్రవర్తులకు కూడా చక్రవర్తి అయిన బాబా మరింత సంపన్నంగా తయారుచేస్తారు.అందువలనే లభించిన ఖజానా యొక్క భాగ్యాన్ని సేవార్థం ఉపయోగిస్తారో వారు ముందుకు వెళ్తారు. పదమాపద భాగ్యవంతులు అంటే ప్రతి అడుగులో పద్మాల (కోట్లు) సంపాదన చేసుకునేవారు. మరియు ప్రతి సంకల్పం ద్వారా, కర్మ, సంపర్కం ద్వారా పద్మాలను పదమా సేవాధారిగా అయ్యి సేవలో ఉపయోగించేవారు.పదమాపద భాగ్యవంతులు సదా విశాలహృదయులుగా, అవినాశి, అఖండ, మహాదాని, సర్వప్రాప్తుల యొక్క సర్వఖజానాలను ఇచ్చే దాతగా ఉంటారు. సమయం లేదా ప్రోగ్రామ్‌ననుసరించి, సాధనాలననుసరించి సేవాధారిగా ఉండరు.అఖండ మహాదానిగా ఉంటారు. వాచా ద్వారా కాదు, మనసా మరియు కర్మణా ద్వారా సేవాధారిగా ఉంటారు.సంబంధ, సంపర్కాల ద్వారా ఏదోక విధి ద్వారా లెక్కలేనంత అఖండ ఖజానా యొక్క నిరంతర సేవాధారిగా ఉంటారు. రకరకాల రూపాలతో సేవ ఉంటుంది కానీ సేవ సదా నడుస్తూ ఉంటుంది. ఎలా అయితే నిరంతర యోగియో అలాగే నిరంతర సేవాధారులుగా ఉంటారు. నిరంతర సేవాధారి నిరంతరం సేవా ఫలాన్ని తింటూ మరియు తినిపిస్తూ ఉంటుంది. అంటే స్వయమే సదా ఫలాన్ని తింటూ ప్రత్యక్షఫల స్వరూపంగా అవుతుంది.

పదమాపద భాగ్యవాన్ ఆత్మ సదా పదమాసన నివాసి అంటే కమలపుష్ప స్థితి యొక్క అసన నివాసిగా, హద్దు యొక్క ఆకర్షణ మరియు హద్దు యొక్క ఫలాన్ని స్వీకరించటంలో అతీతంగా మరియు బాబాకి, బ్రాహ్మణ పరివారానికి మరియు విశ్వానికి ప్రియంగా ఉంటుంది. ఈవిధమైన శ్రేష్ఠ సేవాధారి ఆత్మకి సర్వాత్మలు సదా మనస్పూర్వక స్నేహమనే పుష్పాలు వేస్తారు. స్వయం బాప్‌దాదా కూడా ఆవిధమైన నిరంతర సేవాధారి పదమాపద భాగ్యవాన్ ఆత్మ పట్ల స్నేహమనే

Created by Universal Document Converter

పుష్పాలు వేస్తారు.పదమాపద భాగ్యవాన్ ఆత్మ సదా తన యొక్క మెరుస్తున్న భాగ్య సితార ద్వారా ఇతరాత్మలకు కూడా భాగ్యవంతులుగా అయ్యే వెలుగుని ఇస్తుంది,. బాప్‌దాదా ఇటువంటి భాగ్యవంతులైన పిల్లలను చూస్తున్నారు.దూరంగా ఉన్నా, సన్ముఖంగా ఉన్నా కానీ సదా బాబా యొక్క హృదయంలో నిండి ఉన్నారు.అందువలనే సమానం నుండి సమీపంగా ఉంటున్నారు. ఇప్పుడు మిమ్మల్ని మీరు అడగండి - నేను ఏవిధమైన భాగ్యవాన్ ఆత్మని! అని. మీకు మీరు తెలుసుకోగలరు కదా! ఇతరులు చెప్పటం ద్వారా అంగీకరించవచ్చు లేదా అంగీకరించకపోవచ్చు కానీ అందరు స్వయాన్ని నేనెవరు అనేది తెలుసుకుంటున్నారు. అర్ధమైందా! అయినప్పటికీ బాప్‌దాదా అంటున్నారు, భాగ్యహీనుల నుండి భాగ్యవంతులుగా అయితే అయ్యారు కదా! అనేక రకాలైన దు:ఖం, బాధల నుండి రక్షించుకున్నారు. స్వర్గానికి యజమాని అయితే అవుతారు. ఒకటి, స్వర్గంలోకి రావటం, రెండు, రాజ్యాధికారిగా అవ్వటం. వచ్చేవారిలో అందరు ఉంటారు కానీ ఎప్పుడు మరియు ఎక్కడ వస్తాను అనేది స్వయాన్ని అడగండి.బాప్‌దాదా యొక్క రిజిష్టర్‌లో అయితే స్వర్గంలోకి వచ్చేవారి జాబితాలో పేరు వచ్చేసింది. ప్రపంచం వారి కంటే మంచివారే కానీ చాలా మంచివారు కాదు.కనుక ఏం చేస్తారు? ఏ జోన్ మొదటి నెంబర్‌లోకి వస్తుంది! ప్రతి జోన్ యొక్క విశేషత ఎవరిది వారిదే.

పదమ ఆసనధారి పదమాపద భాగ్యవాన్ ఆత్మలకు, సదా ప్రతి సెకను, ప్రతి సంకల్పంలో నిరంతర సేవాధారులకు, సదా విశాలహృదయులుగా అయ్యి సర్వ ఖజానాలను ఇతరులకు ఇచ్చేవారికి, మాస్టర్ దాత, స్వయం యొక్క సంపన్నత ద్వారా ఇతరులను కూడా సంపన్నంగా చేసేవారికి, శ్రేష్ట భాగ్యం యొక్క అధికారులకు, సదా శ్రేష్ట రుజువును ఇచ్చే సుపుత్రులైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## భావన గల ఆత్మకి లేదా జ్ఞానీ ఆత్మకి గల లక్షణాలు .... 19-4-84

శ్రేష్ట అధికారాన్ని ఇచ్చేవారు, విజయీరత్నాలుగా తయారుచేసే బాప్‌దాదా మాట్లాడుతున్నారు

ఈరోజు బాప్‌దాదా పిల్లలందరిని చూస్తున్నారు. ఏ పిల్లవాడు భావనతో బాబా దగ్గరికి చేరుకున్నాడు? ఏ పిల్లవాడు గ్రహించి పొందటానికి మరియు తయారవటానికి చేరుకున్నాడని. రెండు రకాలైన పిల్లలు బాబా దగ్గరకు చేరుకున్నారు. భావన కలవారు భావనకి ఫలంగా శక్తిననుసరించి సుఖం, శాంతి, జ్ఞానం లేదా శ్రమ యొక్క ఫలాన్ని పొంది దానిలోనే సంతోషం అయిపోతున్నారు. అయినా కానీ భక్తి యొక్క భావన మరియు ఇప్పుడు బాబా పరిచయంతో బాబా మరియు పరివారం పట్ల ఉండే భావనలో తేడా ఉంది. భక్తి యొక్క భావన అంధశ్రద్ధ యొక్క భావన. పరోక్షంగా కలుసుకునే భావన. అల్పకాలికంగా స్వార్ధ భావన. వర్తమాన సమయంలో జ్ఞానం ఆధారంగా ఉండే పిల్లల యొక్క భావన భక్తిమార్గం కంటే శ్రేష్టమైనది ఎందుకంటే పరోక్షంగా దేవాత్మల ద్వారా కాదు, ప్రత్యక్షంగా బాబాపట్ల భావన ఉంటుంది. గుర్తింపు ఉంది. కానీ భావనాపూర్వక గుర్తింపు మరియు జ్ఞానం ఆధారంగా ఉండే గుర్తింపులో తేడా ఉంటుంది. జ్ఞానం ద్వారా గుర్తించటం అంటే బాబా ఎవరు? ఎలాంటి వారో నేను కూడా అలాంటివాడినే అని.

Created by Universal Document Converter